12, 13వ తేదీల్లో స్థానిక సెలవు

ప్రజాశక్తి - కడప

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు ఈ నెల 12, 13వ తేదీల్లో స్థానిక సెలవు దినాలుగా ప్రకటిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలానే ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు లోకల్ హాలిడే ప్రకటించడమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు లేని సంస్థలు, కార్యాలయాలు యధావిధిగా ఉంటాయని సదరు కార్యాలయాలు, సంస్థలకు స్థానిక సెలవులు వర్తించవని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎత్తులు..పైఎత్తులు!

ఏజెంట్ల కోసం అన్వేషణ

పోలరైజేషన్ కసరత్తుల్లో అభ్యర్థులు

జిల్లాలో పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం క్లైమాక్స్‌కు చేరుకుంది. శనివారం సాయంత్రంతో ప్రచారానికి తెరపడనున్న నేపథ్యంలో నెల రోజులుగా ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగింది. ఈ నెల 13న పోలింగ్ సమయం నాటికి కీలకమైన పోలింగ్ బూత్ ఏజెంట్ల నియామకం దగ్గర నుంచి ఓటింగ్ పోలరైజేషన్‌కు అనుగుణమైన వ్యూహాల అమలు, బూత్‌ల వారీగా నమ్మకమైన అనుచరులను ఏజెంట్లుగా నియామకం, ప్రచారం ముగిసిన వెంటనే ఓటర్లను పోలరైజేషన్ చేయడానికి అవసరమైన ఎత్తులు ..పైఎత్తుల ఎత్తుగడల అమలులో నిమగ్నమైనట్లు కనిపిస్తోంది. జిల్లా స్థాయి పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించడానికి అవసరమైన బందోబస్తులు, నిర్వహణాపరమైన చర్యలు తీసుకుంటుండడం గమనార్హం.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు వ్యూహాత్మక ఎత్తుగడలకు తెరలేచింది. ఈ నెల తొమ్మిదిన పట్టభద్ర, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ నగరా మోగించిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి పి.రామసుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తెలిసిందే. మిగిలిన రెండు ఎమ్మెల్సీ పదవులకు నిర్వహించిన ఎన్నికల్లో 39 పట్టభద్ర, 12 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగిన సంగతి తెలిసిందే. ఉమ్మడి, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో నెల రోజులుగా ఎన్నికల కోలా హలం నెలకొంది. 2,09,800 మంది పట్టభద్ర ఓటర్లు, 1,41,400 మంది ఉపాధ్యాయ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రచారాన్ని హోరెత్తించారు. జిల్లాలో 131 పోలింగ్‌బూత్‌లు ఉన్నాయి. పోలింగ్ బూత్‌ల్లో ఏజెంట్లుగా నమ్మకమైన అనుచరుల నియామకం దగ్గర నుంచి ఓటింగ్ పోలరైజేషన్‌పై దృష్టి సారించడం, గెలుపునకు అవసరమైన మెజార్టీని సాధించుకోవడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతర సైలెంట్ పీరియడ్‌లో అనుసరించాల్సిన ఎత్తుగడల్లో మునిగిపోయారు. ఎన్నికల్లో వైసిపి మద్దతుదారు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం దగ్గర నుంచి ఏజెంట్ల మేనేజ్ చేయడం, సైక్లింగ్ చేయడం వంటి అరాచకాలను ఎదుర్కోవడంపై అభ్యర్థులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించడంపై జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేసింది. ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా పోలింగ్ నిర్వహించడంపై జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో సీనియర్ అధికారులు వరుస సమావేశాల నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ విధానం పట్ల స్పష్టత సాధించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ సొంత జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా చేయడంపై జిల్లా పోలీస్ యంత్రాంగం దృష్టి సారించింది. ఇందుకుఅనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నం కావడం గమనార్హం.

పోలింగ్ ప్రక్రియ అత్యంత కీలకం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కడప

శాసన మండలి ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ అత్యంత కీలకమైనందని ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ పరిశీలన, అవగాహనతో చేపట్టాలని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి పి.ధర్మచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సభా భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించడానికి నియమించిన 400 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఒక రోజు డెమో బ్యాలెట్ బాక్సులు, పత్రాలు, పిపిటి ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న నిర్వహించబోయే పట్టబద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ నేపథ్యంలో 38 ఎమ్మెల్సీ టీచర్ పోలింగ్ కేంద్రాలు, 93 పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, బద్వేలు ఆర్డీవో వెంకట రమణ, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి దీప్తి, శిక్షణా ఆర్డీవోలు, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

జగన్‌కు పాలించే అర్హత లేదు

ధర్నా చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగులు, ఉపాధ్యాయులను మోసం చేయడమేగాక వారిని వేధించడమే పనిగా పెట్టుకున్న వైసిపి ప్రభుత్వానికి పాలించే అర్హత ఎక్కడుందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి. చంద్రశేఖర్, గాలి చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ వేతనాన్ని ఒకటో తేదీనే చెల్లించాలని అడగడమే నేరంగా అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం, నోటీసులు ఇవ్వడం, వేధింపులకు గురిచేయడం తగదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే వారం లోపల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీ నాలుగు సంవత్సరాలుగా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల డిఎ బకాయిలు ఇవ్వాల్సి ఉండగా నెలలు, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టి ఉద్యోగులకు తెలియకుండానే పిఎఫ్ బకాయిలను ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల్లో అధికార వైసిపి నేరుగా జోక్యం చేసుకుని గెలవాలని కిందిస్థాయి ప్రజాప్రతినిధులకు సిఎం స్థాయిలో ఆదేశాలు జారీచేయడం, అందుకోసం అడ్డదారులు తొక్కడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన కక్ష సాధింపు ధోరణిని విడనాడి సిపిఎస్ రద్దుతో సహా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణం నెరవేర్చాలని, ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురి చేయటాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, సి.సుబ్రహ్మణ్యం, బషిరున్నిషా, వేణుగోపాల్, బాదుల్లా, గంగా సురేష్, జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, మునయ్య, వలరాజు రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మం సుబ్బరాయుడు, నాగరాజు, కొండయ్య, సునీల్ సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,పాపిరెడ్డి, దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, ఫరూక్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

- ఎంపీ మిథున్‌రెడ్డికి ఛాలెంజ్
- టిడిపి హయాంలోనే అభివృద్ధి
- పాదయాత్ర సభలో నారా లోకేష్
- టిడిపిలో చేరిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఎవరి హయాంలో అభివృద్ధి జరిగింతో చర్యకు సిద్దమా పాపాల పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఛాలెంజ్ చేశారు. శుక్రవారం 40వ రోజు స్థానిక దేవతానగర్ నుండి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా సుందర్య సర్కిల్, బెంగళూరు బస్టాండ్, అనిబిసెంట్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ కు చేరుకుని అక్కడ ఎన్టీర్ విగ్రహానికి పూలమాలలు వేసి సాదయాత్ర కొనసాగించి. సాయంత్రం స్థానిక అమ్మిచెరువు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ మిథున్‌రెడ్డికి ఛాలెంజ్ చేస్తున్నా ఎవరి హయాంలో జిల్లా అభివృద్ధి చెందిందో చర్చకు నేను సిద్ధం, శనివారం తంబళ్లపల్లెలో ఉంటా మిథున్‌రెడ్డి వస్తే చర్చకు నేను సిద్దమని పేర్కొన్నారు. టిడిపి హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు కంపెనీలు తెచ్చి ఉద్యోగాలు కల్పించింది, సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసింది టిడిపినేనన్నారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్ మాఫియాలు తెచ్చింది పాపాల పెద్దిరెడ్డి కుటుంబమని ఆరోపించారు. నాలుగేళ్లలో పెద్దిరెడ్డి కుటుంబం దోచుకుంది రూ.10 వేల కోట్లన్నారు. మదనపల్లికి కంపెనీలు రాకపోవడానికి పెద్దిరెడ్డి కుటుంబమే కారణమన్నారు. జగన్ సీన్ అయిపోయిందని, రాబోయేది టిడిపి ప్రభుత్వమని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తామేనని పేర్కొన్నారు. మదనపల్లిలో అధికారిక ఎమ్మెల్యే నవాజ్‌బాషా, అనధికార ఎమ్మెల్యేలు పాపాల పెద్దిరెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి. తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో చేసిన లారీలతో ఇక్కడ కొండలను తవ్వి గ్రావెల్ తరలిస్తున్నారని అరోపించారు. దళితులకు చెందిన టికెటి భూములు లాక్కుని మైనింగ్ చేస్తున్నారని, ఎమ్మెల్యే నవాజ్ బాషా తన బినామీలతో బెంగళూరు బస్టాండ్ పరిధిలోని షాపింక్ కాంప్లెక్స్ నుండి రూ.ఐదు లక్షలు వసూలు చేస్తూ సొంతానికి వాడుకుంటున్నారన్నారు. 557 ఎకరాలు ఉన్న సిటిఎం చెరువును స్థానిక ఎమ్మెల్యే, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి అనుచులు 30 ఎకరాలు కాజేశారని, కరోనా వస్తే షాపులు, రెస్టారెంట్లు, బంగారం కొట్ల నుండి రూ.4 కోట్లు వసూలు చేశారన్నారు. జిల్లా పెద్దరెడ్డి కుటుంబం చేతిలో ఉండాలని మదనపల్లిని జిల్లా కాకుండా అడ్డుకున్నారని, చర్చకు తాను సిద్దమని,. ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజలకు హామీ ఇస్తున్నా..పీలేరు, మదనపల్లి, పుంగనూరును కలిపి ఆరునెలల్లోనే జిల్లా చేస్తానని, మదనపల్లి జిల్లా కేంద్రంగా ఉంటుందన్నారు. హంద్రీనీవా కాలువలోని 59వ ప్యాకేజ్, చిప్పిలి, గుంటువారిపల్లి ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణాలకు రూ.180 కోట్లు మంజూరు చేశామన్నారు. మీరు చూపిన ప్రేమ, ఆదరణ, గౌరవం మర్చిపోలేను. మదనపల్లికి పరిశ్రమలు రాకపోవడానికి కారణం పెద్దిరెడ్డి కుటుంబమేని, వాళ్ల కుటుంబాన్ని తరిమికొట్టండన్నారు. మదనపల్లిలో వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని తెలిపారు. 500 కి.మీ మైలు రాయిని దాటింది ఈ మదనపల్లెలోనే అది నా అదష్టమని పేర్కొన్నారు. **టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా** కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నారా లోకేష్ సమక్షంలో టిడిపిపార్టీలో చేరారు. లోకేష్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దొమ్మలపాటి రమేష్, షాజహాన్ బాషా ఇద్దరూ సమన్వయంతో మదనపల్లిని టిడిపికి కంచుకోటగా మార్చాలని ఆకాంక్షించారు.

'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ వి. విజయ్‌రామరాజు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

ప్రజాశక్తి -కడప అర్బన్

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని విసి హాలులో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం మండల విద్యాశాఖ అధికారులతో పాటు రెవెన్యూ, పోలీసు, మెడికల్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 28,380 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 18 వరకు 146 పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తారన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులకు ఇచ్చే ప్రశ్న పత్రావళిలో ఏడు అంకెలతో కూడిన సీరియల్ నంబర్‌ను ముద్రించి ఇస్తారని పేర్కొన్నారు. దీంతో ఆ ప్రశ్న పత్రం ఆ పరీక్ష కేంద్రంలోని ప్రతి విద్యార్థికి ఇచ్చే ప్రశ్నాపత్రాలు ఏ పరీక్షా కేంద్రానికి , ఏ విద్యార్థికి ఇచ్చారో తెలుస్తుందని చెప్పారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఎగ్జామినేషన్ ఇన్విజిలేటర్ ఏ ఒక్కరికీ పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, వెంటిలేషన్ అన్నీ సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. సమా వేశంలో విద్యాశాఖ అధికారి దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఎ. ప్రభాకర్ రెడ్డి, అన్ని మండలాల ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, పోలీసు, రెవెన్యూ, మెడికల్, ట్రెజరీ, ఆర్టీసీ, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులకు మోసం

- గెలుపు కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్న వైసిపి
- పట్టని ఎన్నికల కమిషన్
- పిడిఎఫ్ అభ్యర్థుల విజయం తథ్యం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

సమావేశంలో మాట్లాడుత్ను పోతుల నాగరాజు

ప్రజాశక్తి-కడప అర్బన్/ ఎర్రగుంట్ల

వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుకోసం రూ. కోట్లు ఖర్చు చేస్తోందని పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్న విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల, ప్రతిపక్ష పార్టీల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థులు గెలవబోతున్నారన్న విషయాన్ని పట్టభద్రులు గుర్తించాలని కోరారు. అధికార పార్టీ చేతులెత్తేసి, అక్రమాలకు తెరలేపిందని విమర్శించారు. జగన్ ఘనకార్యాల వల్ల ఆ పార్టీ నాయకులు ఓటర్ల నుంచి తిరస్కరణకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మంత్రులు వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను, పట్టభద్రుల ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బూత్‌లకు మంత్రులు ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా హాల్ వద్ద బ్లాక్ టికెట్స్ అమ్ముతున్నట్లు మంత్రులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సిఎం జగన్‌కు దమ్ముంటే సిపిఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, పిఎఫ్ నిధులు ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారం అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి నాయకుల పట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వ వాహనాల్లో తిరుగుతూ మంత్రులు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మేధావులు, విద్యావంతులు, పట్టభద్రులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు ఆలోచించాలని కోరారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ విడుదల చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగానమాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఒత్తిడికి గురై ఆత్మహత్యల వైపుకు మరలడం బాధాకరమన్నారు. మీడియా గొంతు నొక్కేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, యాదవ సంఘం నాయకులు శివ యాదవ్ పాల్గొన్నారు. **ఆర్‌టిపిపిలో ప్రచారం ..** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మార్చి 13న నిర్వహించబోయే పట్టభద్రుల ఎన్నికలలో చదువుకున్న విజ్ఞులు ఆలోచించి పిడిఎఫ్ అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎలాగైనా గెలవాలని కుయుక్తులు పన్నుతోందని, ఓటర్లకు డబ్బులను ఎరగా చూపుతోందని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు, నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ సిబ్బందికిచ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేకపోయిందన్నారు. మండలిలో ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికి, సమస్యల పరిష్కారం కోసం పోరాడడానికి క్రమ సంఖ్య 27లోని పోతుల నాగరాజు వద్ద వేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి శాసన మండలికి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఎఐటియుసి నాయకులు శివయ్య, సాంబశివారెడ్డి, నూర్‌బాషా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు రాజమణి పాల్గొన్నారు.

వేధింపులు తీవ్రమైతే తిరుగుబాటు తప్పదు : యుటిఎఫ్

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయులను నిరంతరం ఏదో ఒక రకంగా వేధించాలని చూస్తే సహించేది లేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు హెచ్చరించారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖాధికారులు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నగరంలో నిరసన ర్యాలీ, కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోగా, అందుకోసం ప్రశ్నించామనే కారణంగా ఉపాధ్యాయులపై కక్షగట్టి వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దస్తానని పాదయాత్ర సాక్షిగా ప్రకటించారని చెప్పారు. ఉద్యోగుల అండదండలతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి నాలుగేళ్లలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు చేసిందేమీ లేదన్నారు. ఉన్న వేతనాలలో కోత విధించి చరిత్రకెక్కాడని విమర్శించారు. పిఆర్‌సిలో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ గత ఏడాది ఫిబ్రవరి మాసంలో విజయవాడలోని బిఆర్‌టిఎస్ రోడ్డులో జరిగిన నిరసన ప్రదర్శనను సహించలేని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష కట్టిందన్నారు. నాటి నుంచి ఏదో ఒక రకంగా ఉద్యోగులను వేధించడమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. మండల విద్యాశాఖాధికారి మొదలుకొని ప్రిన్సిపల్ సెక్రెటరీ స్థాయి అధికారి వరకు పాఠశాలలను సందర్శిస్తూ వ్యవస్థీకృత లోపాలను పట్టించుకోకుండా ఉపాధ్యాయులను మాత్రమే టార్గెట్ చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఒకపక్క నిరంతరం బోధనేతర కార్యక్రమాలతో విద్యా బోధనకు ఆటంకం కలగజేస్తూ మరో పక్క తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మరోపక్క ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులకు సహకరించలేదనే కారణంతో ఉపాధ్యాయ సంఘాలను, సంఘ నాయకులను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయులను వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, ట్రెజరర్ ఎస్.దావుద్దీన్, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య,సి.వి.రమణ, ఎజాజ్ అహ్మద్, మురళీకృష్ణ ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.నరసింహారావు, నాయకులు గోపీనాథ్, చెన్నయ్య, సుజిత్, జి.వెంకటసుబ్బయ్య, శశి, శివశంకర్, సూర్యకుమార్, శివ వరప్రసాద్, కరీముల్లా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళా పురోగతికి ఆటంకాలు

మాట్లాడుతున్న కవయిత్రి పెద్దిరెడ్డి నీలవేణి

ప్రజాశక్తి కడప అర్బన్

మహిళా చట్టాలు సరిగా అమలు కాకపోవడం వల్ల మహిళా పురోగతికి ఆట ంకాలు వాటి ల్లుతు న్నాయని రచయి త కవయిత్రి గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి అన్నారు. శుక్రవారం కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రొటెక్షన్ జెండర్ ఈక్విటీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇన్నోవేషన్ టెక్నాలజీ ఫర్ లింగ సమానత్వం అనే థీమ్ పై మహిళలు నేటి సమాజంలో సాధికారత, సాంకేతిక మార్పు, విద్య , ఉపాధిలో విస్తృతమైన ఆర్థిక సామాజిక అసమానతలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళల చట్టాలు అమలులో లేకపోవడం, పురోగతికి ఆటంకాలు కలుగుతున్నాయని తెలిపారు. కళాశాల కోశాధికారి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలను కళాశాల యాజమాన్యం కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, హెచ్ ఎస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతురాలు డాక్టర్ శ్రీవాణి, ఇసిఇ విభాగాధిపతురాలు డాక్టర్ హేమలత, ప్రోగ్రాం సమన్వయకర్తలు డాక్టర్ జి. రాధా, ఎస్. షర్మిల భాను, మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా 'స్పందన' రద్దు

ప్రజాశక్తి - కడప

కడప, అనంతపురం, కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈనెల 13న స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమానికి తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ విజయ్‌రామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారులు విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్‌కు రావొద్దని తెలిపారు.

ఏకపక్షంగా సిబిఐ విచారణ

ప్రజాశక్తి - కడప

మాజీ మంత్రి వై.ఎస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ ఏకపక్షంగా విచారణ చేస్తోందని వైసిపి జిల్లా అధ్యక్షులు కే. సురేష్ బాబు అన్నారు. శుక్రవారం వైసిపి జిల్లా అధ్యక్షులు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అప్రూవర్ పేరుతో దస్తగిరి బెయిలుపై బయట తిరుగుతున్నాడు అన్నారు. కేవలం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఇరికించేందుకు సిబిఐ కుట్ర పన్నుతోందని పేర్కొన్నారు. విచారణను వీడియో రూపంగా, న్యాయవాది సమక్షంలో చేయాలని మాత్రమే ఎంపీ కోరారు అని చెప్పారు. దీనిపై కూడా ఎల్లో మీడియా దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు. అభూత కల్పనలు ప్రచురితం చేయడం, లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు ప్రసారాలు చేయడం బాధాకరం అని అన్నారు .విచారణ కు ఎంపీ వైఎస్ అవినాష్, ఇతర కుటుంబ సభ్యులు పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. సిబిఐ అంటే మంచి నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని కాపాడుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షుడు కల్లూరు నాగేంద్ర రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు, నాయకులు కిరణ్, మల్లికార్జున, ఎల్లారెడ్డి, ఆర్.వి. రమణ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న విద్యార్థి

ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి- జమ్మలమడుగు

ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాల పైన శిక్షణ అందిస్తున్నట్లు ఏపీ పవి ఎన్‌జిఒ ఫౌండర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రోగ్రెసివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటివ్ ఎన్‌జిఒ అధ్వర్యంలో జమ్మలమడుగులోని సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలపైనా, లక్ష్య సాధన మార్గాలపైనా వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తు కోసం ఎటువంటి లక్ష్యాలను నిర్దేశించుకోవాలి, ఎటువంటి ఆలోచనా విధానాన్ని కలిగి ఉండాలి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థి దశలోనే పెంపొందించు కోవడం వల్ల కలిగే ఉపయోగాలపై అనుభవ పూర్వకమైన అవగాహనను కలిగించారు. విద్యార్థులు ఉత్సాహంగా కృత్యాలలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పవి ఎన్‌జిఒ ఫౌండర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రాంతంలో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కళాశాల కరెస్పాండెంట్ పాల నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పవి ఎన్‌జిఒ వారు నిర్వహించిన వర్క్‌షాప్ విద్యార్థులకు తరువాత దశలో ఉపాధి అవకాశాలను పొందడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని గిడ్డంగివారిపల్లె 33/11 కెవి ఎస్‌ఎస్‌లో ఉన్న 11 కెవి ఫీడర్ బక్కన్నగారిపల్లె ప్రాంతంలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ శాఖ జెఇ శివ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టేందుకు కోసం గిడ్డంగివారిపల్లె, బక్కన్నగారిపల్లె గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని చెప్పారు. విద్యుత్ సిబ్బందికి ఆయా గ్రామాల్లో ఉన్న విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు. **ఎర్రగుంట్లలో...** పట్టణ, మండల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా అయ్యే 33 కెవి, 11 కెవిలకు సంబంధించిన సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఎడిఇ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. **ప్రొద్దుటూరులో...** నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇఇ ఆపరేషన్ శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనంలో ఉంచుకుని సహకరించాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప గ్రామోత్సవం

వేంపల్లె : వేంపల్లెలో పురవీధుల గుండా అయ్యప్ప స్వామి విగ్రహాలను శుక్రవారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక హనుమాన్ జంక్షన్ సమీపంలో ఎపిటియం రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి ఆవరణ నూతనంగా అయ్యప్పస్వామి ఆలయాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవం సందర్భంగా విగ్రహాలను పాత శివాలయం నుండి పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. వేదపండితులు పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి గ్రామోత్సవంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసి విగ్రహ ప్రతిష్ట చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామోత్సవంలో చెక్క భజన పలువురిని ఆకట్టుకుంది. ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వాసవి షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి - బద్వేలు

స్థానిక మైదుకూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన కన్యకాపరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్‌ను శుక్రవారం ఎమ్మెల్యే సుధా, ఎమ్మెల్సీ గోవింద రెడ్డి, ఏపీ ఎన్విరాన్‌మెంట్ ఛైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, ఎపి ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ మిట్టా కరుణాకర్, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్ సాయికృష్ణ, అడా ఛైర్మన్ సింగసాని గురు మోహన్, ఆర్యవైశ్య అధ్యక్షులు కె.వి. సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ బద్వేలు ఆర్యవైశ్య వర్తకసంఘం అభివృద్ధికి, ఆర్యవైశ్యుల ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. 24 రూములను నిర్మించిన ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ వారిని అభినందించారు. ఆర్యవైశ్యులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని, వారికి తమ సహాయ సంకరాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఆర్యవైశ్య వర్గక సంఘం కమిటీ సభ్యులు, యువజన సంఘం, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ చంద్రమోహన్

బొలెరో వాహనం ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-ముద్దనూరు

తాడిపత్రి రహదారిలోని మౌనిక మిల్క్ డెయిరీ సమీపంలో బొలెరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో శ్రీరాములు(50) అనే వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు..స్థానిక వెంకటరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న శ్రీరాములు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి తాడిపత్రి రహదారిలో నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో తొండూరు మండలానికి చెందిన బొలెరో వాహనం అనంతపురం జిల్లాకు వెళ్లి వస్తూ వేగంగా అతన్ని ఢీకొంది. ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు వీరాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ తెలిపారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి

సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బద్వేలు

మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశయ సాధన కోసం అందరమూ కృషి చేయాల్సిన అసవరముందని మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆశయ సాధన మితి ఛైర్మన్ గురుమూర్తి పేర్కొన్నారు. సావిత్రిబాయి 126వ జయంతి సందర్భంగా స్థానిక సిద్ధవటం రోడ్‌లోని పూలే సర్కిల్ వద్దనున్న సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ చిన్న వయసులోనే జ్యోతిరావ్ పూలేను వివాహమాడి కులం,లింగం,వర్గాల వివక్ష వ్యతిరేకంగా భర్తతో కలిసి ఉద్యమించారు. స్త్రీ నిరక్షరాస్యతను రూపు మాపేందుకు భర్త వద్ద విద్య నేర్చుకుని బాలికల కోసం పాఠశాలను ప్రారంభించారని చెప్పారు. అదే పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేశారని చెప్పారు. భయంకరమైన ప్లేగు వ్యాధితో రోగులకు సేవచేస్తూ ఆ వ్యాధి సోకి మార్చినెల 1897లో మృతిచెందారన్నారు. ఆమె ఆశయ సాధన మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోపాలస్వామి, పూలే విగ్రహ నిర్మాణ కమిటీ వైస్ ఛైర్మన్ వజ్రాల వెంకటస్వామి, షేక్ అన్వర్ బాష స్టేట్ ఆవాజ్ కమిటీ మెంబర్, బద్వేల్ ఆవాస్ కమిటీ అధ్యక్షులు సత్తార్, బిసి సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్‌రాజు, రజక సంఘం నాయకులు చిన్న సుబ్బయ్య, బిసి సంఘం నాయకులు జయరాములు, రామాంజనేయులు, రాజగోపాల్ , అవాజ్ కమిటీ సభ్యులు ఖాజా గౌస్, మహిర్ భాయ్, నాగూర్, సహారా ట్రావెల్స్ షబ్బీర్, షేక్ మహబూబ్ సాహెబ్ , నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నాగరాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్.మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, వైసిపి నాయకులు పద్మనాభ రెడ్డి, రవి, నాగరాజు, సంపత్, చలపతి, రాజశేఖర్, కుల్లాయప్ప, బాదుల్లా, బాబావల్లి, నట్టు శేఖర్, బాషా పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రసన్న, కణతల ప్రసాద్, సూర్యుడు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, ఖాదర్ బాషా పాల్గొన్నారు. **కడప అర్బన్ :** బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరాం ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా నగరంలోని బిసి సంక్షేమ వేదిక కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పీర్ల గంగాధర్ యాదవ్, జిల్లా బిసి నేతలు చిట్టిబోయిన సుబ్బారాయుడు యాదవ్, గంగాధర్ యాదవ్, గిరి చరణ్, నరసన్న పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాసా కోదండరామ్

హెచ్3ఎన్2పై అవగాహన పెరగాలి : జెవివి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

హెచ్3ఎన్2 ఇన్ ఫ్లూయెంజాపై ప్రజలకు అవగాహన పెరగాలని జెవివి డాక్టర్ శివారెడ్డి, జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ డాక్టర్ చక్రధర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం ఇన్‌ఫ్లూయెంజా అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ఫ్లూ వేరియెంట్ ఇండియాలో ఎక్కువగా ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గొంతు నొప్పి, 3 నుంచి ఐదు రోజుల పాటు జ్వరం, 3 వారాల పాటు దగ్గు ఉంటుందని చెప్పారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఫేస్ మాస్క్ ధరించాలని సూచించారు. గుంపులుగా కాకుండా దూరంగా ఉండాలని చెప్పారు. నీళ్లు ఎక్కువగా తాగాలని చెప్పారు. ఎవ్వరికీ షేక్‌హ్యాండ్ ఇవ్వరాదని, పబ్లిక్‌లో ఉమ్మి వేయరాదని సూచించారు. యాంటిబయాటిక్స్ మందులను వైద్యులను సంప్రదించిన తరువాతనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా నాయకులు ఉషారాణి, పోలంకి శ్రీరాములు, జెవివి ప్రధాన కార్యదర్శి సునీత, నాయకులు, డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, దస్తగిరి, చంద్రశేఖర్‌రావు, లోకేష్, సుబ్బరాయుడు, శివకృష్ణ పాల్గొన్నారు.

సీనియర్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వ్యవస్థాపకులు

ఘనంగా జీవన జ్యోతి పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

టికెఆర్ జీవన జ్యోతి హైస్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక అలంకార్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాధవ గోపాల్‌రెడ్డి, ఫౌండర్ సదాశివరెడ్డి, పాఠశాల ఫౌండర్ వై. గురుదేవ్ రామిరెడఇడ, కరస్పాండెంట్ వై. అమర్‌నాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు గురుదేవ్ రామి రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు పాఠశాలను నిర్వహించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఉన్నత విలువలతో జీవనజ్యోతి ఆధ్వర్యంలో టికెఆర్ హై స్కూల్‌ను ముందుకు తీసుకెళ్తామని, పట్టణ, మండల, పెద్దముడియం, మైలవరం జీవన జ్యోతి విద్యా సంస్థలను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్ర మంలో టికెఆర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి. చిన్న గురు శేఖర్ యాదవ్, జీవన జ్యోతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని పిహెచ్‌సిని డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ శాంతికళ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో రికార్డులు పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆమె వెంట వైద్యురాల జోత్స్న, హెచ్.ఇ. వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ ఓబులేసు, లక్ష్మిదేవి, స్టాఫ్‌నర్సు నరసమ్మ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -పులివెందుల టౌన్

జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని జగనన్న హౌసింగ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి నిర్మాణం పూర్తి కావాలంటే మనలో వేగం పెంచాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌పిలతో, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గృహం మంజూరైన లబ్ధిదారుల వాట రూ.35 వేల గురించి వివరించి కట్టించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ సంజీవ రాయుడు, సచివాలయం ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

పట్టభద్రులుగా ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామాలలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే రఘురామి రెడ్డి సూచించారు. శుక్రవారం దిలీప్ ఇండియన్ గ్యాస్ ఆవరణలో ప్రజా ప్రతినిధులు నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 1179 మంది పొట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. విద్యావంతుల ఎన్నికలు కావడంతో వందశాతం పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి. లక్ష్మయ్య, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, అన్నవరం రామ్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు ఎస్.ఆర్ బాల నరసింహారెడ్డి, శాంతరాజు, జయ సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, సి.వి సుబ్బారెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, రమణయ్య, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మా మధ్య విభేదాలు వాస్తవమే'

ప్రజాశక్తి - పోరుమామిళ్ల టౌన్

వైసిపి ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డికి తమకు మధ్య విబేధాలు వాస్తవమేనని ఆ పార్టీ కాశినాయన మండల ఇన్‌ఛార్జి నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జడ్‌పిటిసి సత్యనారాయణరెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పక్కన కొంతమంది చేరి చెప్పుడు మాటలు చెప్పడం చాలా బాధాకరం అన్నారు. రాజశేఖర్ రెడ్డి కాలం నుంచి పార్టీ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు తాము పార్టీ మారబోతున్నామనే వార్తలు కేవలం అపోహలు మాత్రమేనని చెప్పారు. బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పార్టీ కార్యక్రమాలకు, గడప గడప వైసిపి కార్యక్రమం, సచివాలయ కన్వీనర్ల ఎంపిక కోసం తమల్ని ఆహ్వానించకుండా నిర్ణయాలు తీసుకోవడం అనేది వాస్తవమన్నారు. కొంతమంది కుయుక్తుల కారణంగా విభేదాలు వచ్చిన మాట వాస్తవమే. ఆ కారణంగా రాష్ట్రస్థాయిలో తకు నామినేటెడ్ పదవులు కూడా దక్కలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రస్తుత వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తామని చెప్పారు. 2001 నుండి పార్టీ కోసం కృషి చేస్తున్నామని వైస్ కుటుంబంతో అప్పటి నుంచి తమకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, గోవిందరెడ్డిని రాజకీయాలకు పరిచయం చేసింది తామే అని చెప్పారు. విబేధా లున్నంత మాత్రాన పార్టీ మారేది లేదని స్పష్టం చేశారు. అన్ని విషయాలు పార్టీ అధిష్టానానికి తెలుసన్నారు. అన్ని అధిష్టానం త్వరలోనే పరిష్కరించేస్తుందని అన్నారు.

ధ్వంసమైన వస్తువులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

రెవెన్యూ అధికారుల వల్లే భూ సమస్య : సిపిఎం

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారిమఠం మండలం గుండాపురంలో గురువారం చోటు చేసుకున్న భూ తగాదా రెవెన్యూ అధికారులే కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇరుగ్రూపుల తగాదాలో ధ్వంసమైన సిద్ధయ్య ఇంటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో భూవివాదం చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇరుగ్రూపులు సమన్వయం పాటించాలన్నారు. అసలు మొత్తం గొడవలకు రెవెన్యూ అధికారులే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఒకే భూమిని పలు రకాలుగా సర్వే చేయడం ఏంటని ప్రశ్నించారు. పైగా ఇబ్బడిముబ్బడిగా ఆన్‌లైన్ చేయడం సరికాదని తెలిపారు. మండలంలో ఇష్టారాజ్యంగా భూములు ఆన్‌లైన్ జరిగాయని, దీని వల్ల ఇప్పటికే భూ సమస్యలతో కలెక్టర్, ఎస్‌పి వద్దకు పలువురు బాధితులు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. నందిపల్లె, బి. మఠం, సోమిరెడ్డిపల్లె, పలుగురాళ్లపల్లెలో సైతం ఇలాంటి సమస్యలున్నాయని చెప్పారు. వాటిని పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. తహశీల్దార్లుగా పనిచేసిన దైవాదీనం, సాయినాథ్ హయంలో జరిగిన భూ ఆన్‌లైన్‌లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోవింద్, మండల కమిటీ సభ్యులు సునీల్ కుమార్, అజయ్‌కుమార్, రాహుల్ పాల్గన్నారు.

దొంగ ఓట్లతో గెలవాలనుకోవడం అవివేకం

ప్రజాశక్తి - వేంపల్లె

దొంగ ఓట్లతో, నోట్ల కట్టలతో బరితెగించి అప్రజాస్వామిక పద్ధతిలో గెలవాలని వైసిపి ప్రయత్నించడం దురదుష్టకరమని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. ఒకే వ్యక్తికి 11 మంది తండ్రులు ఉండడంతో పాటు ఒకే మహిళకు 18 మంది భర్తలు ఉండడం శోచనీయం అన్నారు. కలిమాయనా లేక కాలమహిమనా, లేక జగన్ మాయనా అని వాపోయారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదు కోసం చేసిన జగన్ మాయకు ఇది నిదర్శనం అన్నారు. తిరుపతిలోని 221 పోలింగ్ బూతు పరిధిలో 6-9-57-354 ఇంటి నెంబర్‌లో మణి అనే పేరు మీద 11 ఓట్లు ఉండడంతో పాటు తండ్రి పేరు వేరుగా ఉందని తెలిపారు. ఇది జగన్ మాయ కాక మరేమీ అంటరాని ప్రశ్నించారు. అలాగే ఒకే మహిళ పేరుతో 18 ఓట్లు ఉన్నాయని కాని భర్త పేరు వేరుగా పెట్టి దొంగ ఓట్లు ఎక్కించడం సిగ్గు చేటు అన్నారు. చదివింది 10వతరగతి అయితే పట్టభద్రుల ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కావడం దుర్మార్గం అన్నారు. వైసిపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా గెలుపొందాలని ఓట్లు నమోదులో బరి తెగించడం సిగ్గు చేటని తులసిరెడ్డి అన్నారు.

పటిష్టంగా ఎన్నికల నిర్వహణ

ముద్దనూరు : పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను ఈనెల 13న మండలంలో పటిష్టంగా నిర్వహిస్తామని తహశీల్దార్, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల వ్యాపితంగా 1,133 మంది పట్టభద్రులు, 86 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని చెప్పారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 2 బూత్‌లు వేర్వేరుగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

డి వార్మింగ్‌డేను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

నగర పంచాయతీ పరిధిలో ఈనెల 14న నిర్వహించబోయే జాతీయ డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పి. జగన్నాథ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రముఖ వైద్యురాలు జోత్స్న మాట్లాడుతూ 19 ఏళ్లలోపు పిల్లలకు నులుపురుగులు లాంటివి ఏర్పడుతుంటాయని, వాటి నివారణ కోసం అల్‌బెండజోల్ మాత్రలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని చెప్పారు. సమావేశంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ కేంద్రం సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, శానిటరీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం, మున్సిపల్ ఉద్యోగులు, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, హెల్త్ సూపర్‌వైజర్ ఓబులేసు, అంగన్వాడీ సూపర్‌వైజర్ సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ పి. జగన్నాథ్

డాక్యుమెంట్లు పోయినవి

నేను 27-1-23వ తేదీన మా ఇంటి నెం.3174/7-8 నుండి అల్‌మాస్‌పేటలో ఉన్న స్టీలోసిటీ సెక్యూరిటీ ఆఫీసు ప్రొద్దుటూరుకు మోటర్‌బైక్‌లో పోవుచుంటిని. అప్పుడు డాక్యుమెంట్లు దారిమధ్యలో పోయినవి. వాటి యొక్క వివరములు కొఠారి పెట్రో కెమికల్స్, షేక్ షఫిబాష, పుట నెం.00011351 (1)3476, (2)6484 (3) 17316. అవి దొరికిన యెడల పైన చెప్పబడిన ఇంటి నెంబర్‌కు చేర్చగలరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు : షేక్ షఫిబాష
సెల్ : 7816040849.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE : KADAPA
I.A. No. 830/2022
O.S.No. 828/2022

H. Sudharshan Reddy, S/o H. Vengal Reddy, Hindu, Aged 50 years, Busi-ness, Residing at D. No. 4/615, Ravindra Nagar, Chemmuniahpeta, KadapaCity and District. **...Petitioner/ Plaintiff**

Vs

1) Dadhireddy Lakshmi Devi, W/o Dadhireddy Venkata Subba Reddy, Hindu,aged about 55 years, Housewife, Residing at Alankhan Palli, Kadapa City and District.
2) C. Seshadri Sekhar, S/o Naga Bhushanam, Hindu, aged about 55 years,Business, Resident of beside MRF Tires, Near N.T.R. Statue, Madrass Road,Chinnachowk, Kadapa City and District. **...Respondents/ Defendants**

Notice to Respondents / Defendants 1 and 2

ఇందుమూలముగా ప్రతివాదులు అయిన మీకు పై దావాలో తెలిపిన వాది తెలియజేయడం ఏమనగా మీమీద పైదావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా మీనోటీసుకు గానూ 20.03.2023వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 20.03.2023వ తేదీన ఉదయం 10.30గంటలకు పైన తెలిపిన కోర్టు నందు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టువారు మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order Of the Court//
N. ANURADHA
Advocate for Plaintiff, Kadapa City.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE : KADAPA
O.S.No. 828/2022

H. Sudharshan Reddy, S/o H. Vengal Reddy, Hindu, Aged 50 years, Busi-ness, Residing at D. No. 4/615, Ravindra Nagar, Chemmuniahpeta, KadapaCity and District. **...Plaintiff**

Vs

1) Dadhireddy Lakshmi Devi, W/o Dadhireddy Venkata Subba Reddy, Hindu,aged about 55 years, Housewife, Residing at Alankhan Palli, Kadapa City and District.
2) C. Seshadri Sekhar, S/o Naga Bhushanam, Hindu, aged about 55 years,Business, Resident of beside MRF Tires, Near N.T.R. Statue, Madrass Road,Chinnachowk, Kadapa City and District. **...Defendants**

Notice to Defendants 1 and 2

ఇందుమూలముగా ప్రతివాదులు అయిన మీకు పై దావాలో తెలిపిన వాది తెలియజేయడం ఏమనగా మీమీద పైదావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా మీనోటీసుకు గానూ 20.03.2023వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 20.03.2023వ తేదీన ఉదయం 10.30గంటలకు పైన తెలిపిన కోర్టు నందు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టువారు మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order Of the Court//
N. ANURADHA
Advocate for Plaintiff, Kadapa City.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT : PRODDATUR
O.S. No.78/ 2020

Pochana Dheeraj kumar reddy S/o late Bala Konda reddy, Hindu, business, aged about 42years, D.No.20-435 Modampalli street, Proddatur town and mandal kadapa Dt. **...వాది**

Vs

Mittamanupalli Abdul Hai died his lr
1.Mittamanualli sema w/o late Abdul Hai, Muslim, House wife, 42years, D.No. 4-36 vanipenta village, Mydukur town and mandal kadapa Dt. **...1వ ప్రతివాది**

NOTICE

ఈ నంబర్‌లోని వాది దావా మొత్తము రాకోరి మరియు పిటిషను షెడ్యూలు దాఖాలా మొత్తంను జప్తి కోరి ఐ.ఎ. నెం.200/2020 అను పిటిషనును మరియు పై దావాను దాఖలు చేసి ఉన్నాడు.అయితే ఒకటవ ప్రతివాది అయిన నీవు పై దావా సమనును మరియు ఐఏ నెం.200/2020 పిటిషను నందు నోటీసును తీసుకొనకుండ తప్పించుకొని తిరుగుచున్నారు. ఒకటవ ప్రతివాది దావా నందు ఒకటవ రెస్పాండెంట్ పిటిషను నందు అయిన నీవు 14.3.2023వ తేదీన పగలు 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది: 14.3.2023

//కోర్టువారి ఉత్తర్వు మేరకు//
ఎన్.కిరణ్‌కుమార్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE FIRST ADDITIONAL DISTRICT JUDGE: KADAPA
I.A.NO. 361/2022
M.V.O.P. NO. 367/2018

1) Bellam Rathnam Raju, S/o Devadanam, aged 50 years, Hindu, Agriculturist.
2) Bellam Saramma, W/o Rathnam Raju, aged 48 years, Hindu, Housewife.
Both are residents of P.Bommanapalli Village, Jammalamadugu Mandal, Y.S.R.Kadapa District. **...Petitioners/claimants No.1&2**

Vs

1) G.V.Narayana Reddy and 2 others. **...Respondents/ Respondents 1 to 3**

Proposed Party.
4) D.Kamala Kumari, W/o Dara Raja Sekhar, aged 30 years, Hindu, Resident of D.No.12/556, Near SLOKA Internation School, Vempalli Town and Mandal, YSR Kadapa District.

గౌరవ కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రపోస్‌డ్ పార్టీకి నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పిటీషనర్ల కొడుకు రోడ్డు ప్రమాదములో దెబ్బలు తగిలి చనిపోయినందున నష్టపరిహారము కొరకు 1 నుండి 3 ప్రతివాదుల పైన దావా దాఖలు చేసినారు. యాక్సిడెంట్‌లో పిటీషనర్ల కుమారుడు చనిపోయిన వెంటనే అతని భార్య అయిన కమల కుమారి పై పిటీషనర్లతో లావాదేవీలు చేసుకొని తనకు పిటీషనర్లతో ఏ విధమైన సంబంధం లేకుండా తెగదెంపులు చేసుకొని వేంపల్లి టౌన్‌కు చెందిన ధారా రాజశేఖర్‌ను పెళ్లి చేసుకొన్నది. సదరు విషయాన్ని కోర్టు వారికి తెలియజేస్తూ ఈమెను ప్రపోస్‌డ్ పార్టీ పిటీషన్ దాఖలు చేయడం జరిగినది. పై పిటీషన్ నందు డి.కమల కుమారిని 4వ ప్రతివాదిగా చేర్చుటకు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయటం ఏమనగా డి.కమలకుమారిని 4వ ప్రతివాదిగా చేర్చుటకు తనకు గానీ, మరి ఎవరికైనా గానీ ఎలాంటి ఆక్షేపణలు వున్నా మీరు పై గౌరవ కోర్టుకు స్వయముగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ 28.03.2023వ తేదీన ఉదయం 10.30 నిముషలకు హాజరై మీ వాదనను తెలియజేయవలసినది. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున కోర్టువారు తీర్మాణించెదరని తెలియజేయుచున్నాము.

వై.యన్.నాగభూషణ రెడ్డి
పిటీషనర్ల తరపు న్యాయవాది, కడప.